RNI No: APTEL /25/A2860

సీమ వార్త
సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 6 | పేజీలు : 4 | బుధవారం 8 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

## పవన్ వీరాభిమాని నిరంజన్ మృతి.. బాధిత కుటుంబానికి సోనూసూద్ వీడియో కాల్

పవన్ కల్యాణ్ వీరాభిమాని పొనుగంటి నిరంజన్ (17) కన్నుమూత

అరుదైన జన్యు వ్యాధితో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

నిరంజన్ మృతిపై డిప్యూటీ సీఎం పవన్ తీవ్ర దిగ్భ్రాంతి

వీడియో కాల్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన సోనూసూద్

# ఏపీలో ఫుట్‌వేర్ హబ్‌కు అడుగులు

హ్యోసంగ్‌కు లోకేశ్ కీలక ప్రతిపాదనలు

బుసాన్‌లో హ్యోసంగ్ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

కుప్పంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ క్లస్టర్ ప్రతిపాదన

ఏపీలో ఆర్అండ్‌డీ, ఇన్నోవేషన్ సెంటర్ కోరిన మంత్రి

దక్షిణ భారత తయారీ క్లస్టర్‌పై ప్రత్యేక ప్రతిపాదన

కుప్పంలో రూ.900 కోట్ల ప్లాంట్‌ను గుర్తు చేసిన హ్యోసంగ్

ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని కంపెనీ హామీ



దక్షిణ కొరియా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్.. ప్రముఖ హ్యోసంగ్ గ్రూప్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో బుసాన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫుట్‌వేర్ తయారీ రంగాన్ని మరింత విస్తరించేలా పలు కీలక ప్రతిపాదనలు చేశారు. కుప్పంలో హ్యోసంగ్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినందుకు కంపెనీ ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. అదే ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపొనెంట్, మెటీరియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో దిగుమతులపై ఆధారపడటం తగ్గడంతో పాటు ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయని వివరించారు. ప్రీమియం బ్రాండ్ల కోసం పెర్ఫార్మెన్స్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత కస్టమైజేషన్, సస్టెయినబుల్ మెటీరియల్స్‌పై పరిశోధనలు జరిగే నెక్స్ట్ జనరేషన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్అండ్‌డీ, ఆసియా–పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్‌ను కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుకు సేవలందించేలా సమగ్ర దక్షిణ భారత తయారీ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఇందులో కుప్పంలో ప్రధాన కార్యాలయం, తిరుపతిలో విడిభాగాల తయారీ కేంద్రం, విశాఖపట్నంలో డిజైన్, కార్పొరేట్, లాజిస్టిక్స్ విభాగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే హ్యోసంగ్ ఫుట్‌వేర్‌కు చెందిన టైర్–1, టైర్–2 విక్రేతలతో ఏపీలో సప్లయర్ సమావేశం నిర్వహించాలని కోరారు. సమావేశంలో హ్యోసంగ్ కార్పొరేషన్ బిజినెస్ సీఈవో హెయో సియోంగ్–రియోంగ్ స్పందించారు. కుప్పంలో రూ.900 కోట్ల పెట్టుబడితో గ్రీన్‌ఫీల్డ్ నాన్–లెదర్ ఫుట్‌వేర్ ప్లాంట్‌ను ఇప్పటికే ప్రకటించినట్లు తెలిపారు. అడిడాస్‌తో పాటు పలు అంతర్జాతీయ బ్రాండ్లకు ఓఈఎం సరఫరాదారుగా ఉన్న ఈ ప్లాంట్‌లో ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూలను తయారు చేయనున్నట్లు చెప్పారు. మొదట ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకుని ఉత్పత్తి ప్రారంభిస్తామని, తర్వాత దేశీయ మార్కెట్‌కు కూడా విస్తరిస్తామని వెల్లడించారు. పుణే, చెన్నై, అనంతపురం జిల్లా గూడపల్లిలో ఆటో విడిభాగాల తయారీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

## తిరుమలలో జులై, ఆగస్ట్, సెప్టెంబర్‌లలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



జులై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలపై ఆంక్షలు

పలు ఉత్సవాలు, పర్వదినాల కారణంగా టీటీడీ కీలక నిర్ణయం

సెప్టెంబర్‌లో బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎక్కువ రోజులు రద్దు

సిఫార్సు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసిన తిరుమల దేవస్థానం

భక్తులు తేదీలు చూసుకుని ప్రయాణం ప్లాన్ చేసుకోవాలని సూచన

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి: జగన్

**తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్**

**తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్**



దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైసీపీ అధినేత జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. "మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా" అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోలను పంచుకున్నారు. ఇడుపులపాయలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేదల సంక్షేమం, ఉచిత విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వైఎస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ప్రజల హృదయాల్లో నిలిచిన నేతగా రాజన్న ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని వారు స్మరించుకున్నారు.

## పేద ప్రజల గుండెల్లో... రాజన్న చిరస్థాయిగా నిలిచాడు.

**దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో... వైసిపి రాష్ట్ర నేత శ్రీచరణ్ రెడ్డి**

**పెనుగొండ జులై 8 సీమ వార్త.**



మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి 77వ జయంతి సందర్భంగా రొద్దం మండల కేంద్రం లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించి, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీమంత్రి, శ్రీసత్యసాయిజిల్లావైస్సార్సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ గారి భర్త శ్రీ చరణ్ రెడ్డి.ఈ సందర్భంగా శ్రీ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ఆశయాలు నేటికీ అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రొద్దం మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీదే విజయం

**వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సజ్జల**



దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ... వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు కోట్లాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ లాంటి పథకం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఎంతోమంది పేద విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగారని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అసలైన రాజకీయ వారసత్వాన్ని జగన్ సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నారని సజ్జల తెలిపారు. ఎన్ని సవాళ్లు, కుట్రలు ఎదురైనా జగన్ తన పట్టుదల, దార్శనికతతో జనం గుండెల్లో చెరగని విశ్వాసాన్ని సంపాదించుకున్నారన్నారు. ఇదే సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై సజ్జల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని అధికార కూటమి మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. ప్రభుత్వంపై జనం తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, తప్పుడు వాగ్దానాలు చేసిన కూటమి నేతలు ఇప్పుడు ప్రజల ముందుకు వెళ్లేందుకు కూడా భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

బుధవారం 8 జూలై 2026

సీమ వార్త
# సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## ఎన్నికల విధుల్లో... అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు..!!

**కదిరిలో ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఎలాంటి తప్పులు లేకుండా, ఖచ్చితత్వంతో డేటా ఎంట్రీ పూర్తి చేయాలి**

**నిర్దేశించిన కాలపరిమితి లోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని ఆదేశం.**



**కదిరి, జూలై 08:సీమ వార్త**

కదిరిలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కదిరి కి సంబంధించిన పోలింగ్ కేంద్రాల సంఖ్య 83 నుండి 86 వరకు గల ఎస్ఐఆర్ నమోదు ఫారాలను కంప్యూటరీకరిస్తున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు.రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందికి పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ ఎన్నికల విభాగానికి సంబంధించిన ఈ డిజిటలైజేషన్ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ఇందులో ఎలాంటి చిన్నపాటి పొరపాట్లకు తావుండకూడదని స్పష్టం చేశారు. కంప్యూటర్లలో డేటాను నమోదు చేసేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, ఖచ్చితత్వంతో వ్యవహరించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన కాలపరిమితి లోగా, పూర్తి నాణ్యతతో ఈ ప్రక్రియను ముగించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ డిజిటలైజేషన్ పనులను సంబంధిత ఉన్నతాధికారులు నిరంతరం క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికల విధుల్లో ఎక్కడైనా, ఎవరిదైనా అలసత్వం లేదా నిర్లక్ష్యం కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కదిరి మున్సిపల్ కమీషనర్ అజయ్ కుమార్, తహసిల్దార్ రెడ్డి శేఖర్, స్థానిక ఎంపీడీఓతో పాటు ఎన్నికల విభాగపు సూపర్ వైజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో... ఒకటి బలిజలకు కేటాయించాలి

### .... కాపునాడు జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ డిమాండ్

**ధర్మవరం జూలై 8 సీమ వార్త సాయంత్రం.**

ఇటీవల ఖాళీ అయిన గవర్నర్ కోటాలోని రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన బలిజ సామాజిక వర్గానికి కేటాయించాలని కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్ కూటమి ప్రభుత్వాన్ని కోరారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేషంగా కృషి చేశారని, ఆ సేవలను గుర్తించి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన ఈ ప్రాంతానికి ఎమ్మెల్సీ పదవి కేటాయించడం ద్వారా బలిజల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇప్పటివరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ వంటి కీలక ప్రజాప్రతినిధ్య పదవులు దక్కలేదని, ఈ కారణంగా ఈ ప్రాంత బలిజలకు తగిన గుర్తింపు లభించడం లేదని పేర్కొన్నారు. అందువల్ల గవర్నర్ కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకదాన్ని ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన బలిజ సామాజిక వర్గం నాయకులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా ఉమ్మడి జిల్లాల్లో కాపు కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని, తెలుగు జాతి వైభవానికి ప్రతీక అయిన శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్లను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ తెలిపారు.



## రాజన్నకు ఉషమ్మ నివాళులు.

**ఇడుపుల పాయలో... జగన్‌తో పాటు**

**రాజశేఖర్ రెడ్డి జయంతి లో ఉషశ్రీ చరణ్.**



**పుట్టపర్తి డెస్క్ జులై 8 సీమ వార్త.**

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని పులివెందుల వద్ద గల ఇడుపులపాయలోని రాజశేఖర్ రెడ్డి ఘాట్ లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దంపతులతో పాటు శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీమంత్రి భూష శ్రీ చరణ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సమాధికి పుష్ప గుచ్చం నుంచి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## 345 కోట్ల ప్రణాళికతో 11,200 మంది

## మైనార్టీలకు స్వయం ఉపాధి కావాలి.

### హస్తిన లో అగ్రనేతలతో.... కాషాయ దళం.

### కేంద్ర మంత్రి దృష్టికి గ్యారెంటీ రీవాలిడేషన్ అంశాలు.

### పాల్గొన్న కదిరి వాసి రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సాదిక్.

**కదిరి జులై 8 సీమ వార్త సాయంత్రం.**

కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కిరణ్ రిజిజు ని ఢిల్లీలో వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మైనారిటీ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సయ్యద్ బాషా.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణ పథకాల పునరుద్ధరణ మరియు రాష్ట్ర ప్రభుత్వ గ్యారంటీ రీవాలిడేషన్‌కు సంబంధించిన అంశాలను కేంద్ర మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే సుమారు ?345 కోట్ల కార్యాచరణ ప్రణాళిక ద్వారా రాష్ట్రంలోని సుమారు 11,200 మంది మైనారిటీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి, వ్యాపార, సూక్ష్మ రుణాలు, విద్యా రుణాలు తదితర ఆర్థిక సహాయాన్ని అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మైనారిటీ వర్గాల ఆర్థిక సాధికారతకు కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి చైర్పర్సన్ శ్రీమతి జకియా ఖానం, రాష్ట్ర మోర్చా ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎండి సాధిక్ బాషా, రాష్ట్ర ఐటి కో కో కన్వీనర్ రాకిబ్, అన్నమయ్య జిల్లా మోర్చా అధ్యక్షులు మాయనా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## కుల వృత్తుదారులకు... లేటెస్ట్ పరికరాలు..!!

**మంత్రులు**

**డోలా బాలవీరంజనేయ స్వామి, సవిత.**

**రాష్ట్ర సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ ప్రారంభించిన మంత్రులు.**

**10 శాతం డిసౌంట్లపై ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తుల అమ్మకాలు**

**లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేసిన మంత్రులు.**






**పుట్టపర్తి డెస్క్ (అమరావతి) జులై 08 సీమ వార్త.**

కుల వృత్తుదారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ఆధునిక పరికరాలను కూటమి ప్రభుత్వం అందజేస్తోందని మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వెలగపూడి సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్ ను =మంత్రులు డివిస్ బీవీ స్వామి, సవిత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా మంత్రులు విలేకరులతో మాట్లాడారు. లెడ్ క్యాప్ ద్వారా చర్మకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి బాలవీరాంజనేయస్వామి తెలిపారు. చర్మకారులకు ఉపాధి కల్పనకు మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణాజిల్లా జి. కొండూరులో లెదర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక లిడ్ క్యాప్ కి పూర్వ వైభవం తీసుకొస్తున్నామన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ, కుల వృత్తిదారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. శాశ్వత ఉపాధితో పాటు ఆర్థిక భరోసా కలిగేలా కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నామన్నారు. సచివాలయంలో లెడ్ క్యాప్ అవుట్ లెట్ ఏర్పాటుతో నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు సచివాలయ ఉద్యోగులకు, సందర్శకులకు లభించే అవకాశం కలిగిందన్నారు. పది శాతం డిస్కౌంట్లపై సచివాలయ సిబ్బంది లెదర్ ఉత్పత్తులు విక్రయిస్తారన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల వరప్రసాద్ రావు మాట్లాడుతూ, చర్మకారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వైసీపీ కబ్జా కోరుల నుంచి లిడ్ క్యాప్ సంస్థ భూముల్ని కాపాడామన్నారు.

**లెదర్ ఉత్పత్తులు మంత్రులు కొనుగోలు**

సచివాలయంలో లిడ్ క్యాప్ అవుట్ లెట్ ప్రారంభం సందర్భంగా మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత లెదర్ ఉత్పత్తులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేశ్, కార్యదర్శి ఎంఎం నాయక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





సీమ వార్త సాయంకాలం
బుధవారం
8 జూలై 2026

## తిరుమలలో జులై, ఆగస్ట్, సెప్టెంబర్‌లలో

# వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల శ్రీవారి దర్శనానికి రాబోయే మూడు నెలల్లో ప్రయాణ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భక్తులకు టీటీడీ ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ నెలల్లో పలు పర్వదినాలు, ప్రత్యేక ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఆయా తేదీలలో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. సామాన్య భక్తులకు పెద్దపీట వేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ పేర్కొంది. ముఖ్యంగా సిఫార్సు లేఖలపై ఆధారపడి దర్శనానికి వచ్చే భక్తులు, ఈ మార్పులను గమనించి తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించింది.

**నెలల వారీగా రద్దు వివరాలు**

జులై నెల: ఈ నెలలో నాలుగు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలకు అంతరాయం కలగనుంది. తిరుమల ఆలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 14 (ఆదివారం): కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా. జులై 17 (బుధవారం): ఆణివార ఆస్థానం పర్వదినం కారణంగా. జులై 19 (శుక్రవారం): ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద కార్యక్రమం నేపథ్యంలో. జులై 29 (సోమవారం): జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం సందర్భంగా వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేశారు.

ఆగస్ట్ నెల: ఆగస్ట్ నెలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ కారణంగా రెండు రోజుల పాటు వీఐపీ దర్శనాలను నిలిపివేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ఆగస్ట్ 22 (గురువారం): పవిత్రోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. ఆగస్ట్ 24 (శనివారం): పవిత్రాల సమర్పణ కార్యక్రమం ఉన్నందున వీఐపీ బ్రేక్ దర్శనం ఉండదు.

సెప్టెంబర్ నెల: ఏటా అంగరంగ వైభవంగా జరిగే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌లో జరగనున్నాయి. దీంతో ఈ నెలలో ఎక్కువ రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు కానున్నాయి. సెప్టెంబర్ 8 (ఆదివారం): బ్రహ్మోత్సవాల ముందు నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా. సెప్టెంబర్ 14 (శనివారం): బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ సందర్భంగా. సెప్టెంబర్ 15 నుంచి సెప్టెంబర్ 23 వరకు: బ్రహ్మోత్సవాలు జరిగే 9 రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేశారు.

**సిఫార్సు లేఖలపై స్పష్టత**

వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన తేదీలకు ముందు రోజులలో, ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ తేల్చి చెప్పింది. అయితే, ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే అత్యంత ప్రముఖులకు మాత్రమే ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉంటుందని పేర్కొంది. పర్వదినాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున, సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యత ఇచ్చేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వివరించారు. కావున, తిరుమల యాత్రకు సిద్ధమయ్యే భక్తులు పైన పేర్కొన్న తేదీలను జాగ్రత్తగా గమనించి, అనవసర ఇబ్బందులు పడకుండా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# శాస్త్రీయంగా దర్యాప్తు చేయాలి

## సీపీ అంబర్ కిశోర్ ఝా





**గోదావరిఖని:** నేరాల దర్యాప్తును శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.మంగళవారం కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు చెందిన పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,డ్యూటీ మీట్ అనేది కేవలం అవార్డులు,రివార్డులు అందుకోవడానికి నిర్వహించే కార్యక్రమం కాదని, పోలీస్ సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి,రోజువారీ విధుల్లో స్వీయ సమీక్ష చేసుకునేందుకు ఇది ఉత్తమ వేదిక అని అన్నారు.పోటీల్లో గెలుపు,ఓటముల కంటే పాల్గొనే అధికారులు పొందే అనుభవమే ముఖ్యమని,డ్యూటీ మీట్‌లో నేర్చుకున్న అంశాలను తమ యూనిట్లలో అమలు చేస్తే పనితీరు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో నేరాల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లకు సంబంధించిన మెళకువలను నేర్చుకునే అవకాశం ఈ డ్యూటీ మీట్ ద్వారా లభిస్తుందని చెప్పారు.శాస్త్రీయ దర్యాప్తు, వేలిముద్రల విశ్లేషణ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల దర్యాప్తులో అనుసరించాల్సిన విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో పోలీసులు తమ ఆలోచనలు, అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి డ్యూటీ మీట్‌లు దోహదపడతాయని తెలిపారు. ఈ డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులు కాళేశ్వరం జోన్ తరఫున హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొంటారని వెల్లడించారు.కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో నాలుగు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో ఫోరెన్సిక్ సైన్స్,క్రిమినల్ ఇన్వెస్టిగేషన్,క్రిమినల్ లా,రాత పరీక్ష, మెడికో–లీగల్,క్రైమ్ సీన్ ఫొటోగ్రఫీ అంశాలపై రాత, ప్రాయోగిక పరీక్షలు నిర్వహిస్తారు.యాంటీ సబోటేజ్ చెక్ విభాగంలో వాహనాల తనిఖీ,ప్రాంగణాల తనిఖీ,గదుల తనిఖీ, యాక్సెస్ కంట్రోల్ అంశాలపై పోటీలు నిర్వహిస్తారు.కంప్యూటర్ అవగాహన విభాగంలో కంప్యూటర్ అవగాహన,ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై పరీక్షలు నిర్వహిస్తారు.డాగ్ స్క్వాడ్ పోటీలు విభాగంలో ట్రాకింగ్, పేలుడు పదార్థాల గుర్తింపు, మాదకద్రవ్యాల గుర్తింపు వంటి అంశాల్లో పోటీలు నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,టాస్క్ ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్,ప్రవీణ్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు గోపి, బాబూరావు,సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,ఆర్‌ఐలు దామోదర్,శేఖర్, మల్లేశం,పెద్దన్న, రమేష్‌తో పాటు కాళేశ్వరం జోన్ పరిధిలోని వివిధ జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాలకు దారులు కావాలని

# సర్పంచ్‌కు విజ్ఞప్తి చేసిన రైతులు

**మెదక్ తూప్రాన్** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామ పరిధిలోని కుంటకట్ట కబ్జాకు గురైందంటూ కొందరు కావాలనే అసత్య ప్రచారం చేస్తూ రైతులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని కిష్టాపూర్ గ్రామ రైతులు, గ్రామస్తులు ఆరోపించారు. రెండు రోజుల క్రితం ఇరిగేషన్ శాఖ అధికారులు కుంటకట్టను పరిశీలించి ఎక్కడా ఆక్రమణలు జరగలేదని స్పష్టం చేశారని తెలిపారు.150 మంది రైతుల అవసరాల కోసమే రహదారి గ్రామ రైతులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కుంటకట్ట వెనుక భాగంలో సుమారు 150 మంది రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ పనుల సమయంలో ట్రాక్టర్లు, కల్టివేటర్లు వెళ్లేం దుకు, మహిళలు నాట్లు వేయడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రైతులందరూ కలిసి ఒక్కొక్కరు రూ.3 వేల చొప్పున విరాళంగా సమకూర్చి వ్యవసాయ రహదారి ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం కు తెలియజేయగా, ఆమె ప్రోత్సాహంతో రహదారి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు."వ్యవసాయదారుల రాకపోకల సౌకర్యం కోసం మాత్రమే రహదారి నిర్మిస్తున్నాం. కుంటకట్ట ఆక్రమణ గానీ, వెంచర్ అభివృద్ధి గానీ ఎక్కడా జరగడం లేదు." ? కిష్టాపూర్ రైతులుమరో రెండు వ్యవసాయ రహదారుల ఏర్పాటుకు చర్యలురైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మరో రెండు వ్యవసాయ రహదారులు కూడా ఏర్పాటు చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. దీంతో వ్యవసాయ పనులు మరింత సులభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇరిగేషన్ అధికారుల స్పష్టీకరణకిష్టాపూర్ కుంటకట్ట ఆక్రమణకు గురైందనే సమాచారం అందడంతో సంఘటన స్థలానికి వెళ్లి కుంటకట్టను క్షుణ్ణంగా

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**మడకశిర జులై 8 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని వైబి.హళ్లి గ్రామంలో మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఓం కుమార్, పంచాయతీ అధ్యక్షులు బాలకృష్ణా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు నగేష్ , పట్టణ ప్రచార కమిటీ అధ్యక్షులు రఘునందన్, వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు విశ్వనాథ్ గౌడ్, యువజన విభాగం బాబేష్, పి ఎల్ ఏ లు నరసింహలు, సుదర్శన్, ఎల్ మారుతి రంగనాథ,శ్రీనివాసరెడ్డి, కృష్ణయ్య గౌడ, హనుమంత గౌడ,ముద్దప్ప, చౌడప్ప, హనుమంతప్ప, లచ్చి డ్రైవర్ రామాంజి, గోవన్నరెడ్డి రామాంజనేయులు, విజయ్, ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులు ఈ కార్యక్రమానికి హాజరై వైయస్సార్ గారికి ఘన నివాళులర్పించారు.

## ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం రూరల్ జులై 08 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం పట్టణంలో శాంతినగర్ కు చెందిన గాండ్ల సూర్యనారాయణ (47) బుధవారం మృతి చెందారు. విశ్వదీప సేవ సంఘం సభ్యులు సూర్యనారాయణ కుటుంబ సభ్యులతో మాట్లాడటంతో నేత్రదానానికి ముందుకొచ్చారు. కంటి వైద్యులు రాఘవేంద్ర నేత్రాలను సేకరించారు. సూర్యనారాయణ నేత్రదానం వల్ల ఇద్దరు జీవితాల్లో వెలుగు నిండిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వదీప సేవా సంఘం సభ్యులు ఫౌండర్ కొల్లమరం చంద్రశేఖర్ రెడ్డి, గాజుల సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వైస్సార్ జయంతి వేడుకలు



**ధర్మవరం రూరల్ జులై 08 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నివాసం నుంచి వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీతో పిఆర్టి వీధిలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, మాజీ కౌన్సిలర్ లు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్ర పిల్లలకు విద్యకు చేయూత నిచ్చిన... కర్ణాటక దాతలు.

8 గ్రామాల్లో 300 విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు.

బెంగళూరు చెందిన గాయత్రి సీల్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



**గోరంట్ల జులై 8 సీమ వార్త సాయంత్రం** గోరంట్ల మండలం మల్లాపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం బెంగళూరు చెందిన గాయత్రి సిల్క్స్ ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మల్లాపల్లి, గుమ్మ య్యగారిపల్లి, నార్సింపల్లి భూగానిపల్లి తండా,కల్లగిరి, కే.రాగి మాకులపల్లి, ఎం కొత్తపల్లి, పి రాగి మాకులపల్లి, ప్రాథమిక పాఠశాలలోని దాదాపు 300 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ గోపాల్ హాజరై గాయత్రి సిల్క్స్ మరియు కార్యక్రమ నిర్వాహకుడు శ్రీనివాసులు ని అభినందించారు గత 20 సంవత్సరం నుండి ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నందుకు మండల విద్యాశాఖ తరఫున మరియు ప్రధానోపాధ్యాయుల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఇంటింటికి సర్వే...



**బద్వేల్ జూలై 8 సీమ వార్త. సాయంత్రం** ఈరోజు బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో కొనసాగుతున్న సర్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మున్సిపాలిటీ 6 వ వార్డు నందు సర్ కార్యక్రమం భాగముగా ఇంటి ఇంటికి తిరిగి అప్లికేషన్ ఫారం గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కొంకుల రామకృష్ణ, సురేష్ బాబు, సచివాలయం సిబ్బంది అడ్మిన్ విద్యావతి, అనిత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సురే ప్రశాంత్, కొంకుల రవి పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు ఈరలక్కప్ప, జీబీ శివకుమార్‌లకు తీవ్ర హెచ్చరిక

**---ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై అసభ్య వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం**



**మడకశిర జూలై 8 సీమ వార్త సాయంత్రం** నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పై వైసీపీ నాయకులు ఈరలక్కప్ప, జీబీ శివకుమార్ వారి అనుచరులు చేస్తున్న అసభ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అని నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ తెలిపారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన ఎమ్మెల్యే ని విమర్శించే ముందు మీ భాష, మీ రాజకీయ సంస్కారం గురించి ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈరలక్కప్ప, జీబీ శివకుమార్‌లకు మా తీవ్ర హెచ్చరిక --- మీ అనుచరుల భాషను అదుపులో పెట్టండి. రాజకీయ విమర్శలు చేయండి కానీ వ్యక్తిగత దూషణలు, అవమానకర వ్యాఖ్యలు చేస్తే మడకశిర తెలుగుదేశం శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా సమాధానం ఇస్తాయి. ఎం.ఎస్. రాజు పదవి కోసం కాదు... ప్రజల కోసం పనిచేసే నాయకుడు. ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అవినీతి మచ్చలేని నాయకుడిపై నిరాధార ఆరోపణలు చేయడం మీ రాజకీయ నిరాశకు నిదర్శనం. మడకశిరలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు ఇలాంటి వ్యక్తిగత దాడులకు దిగుతున్నారు. గుర్తుంచుకోండి... ఎం.ఎస్.ఆర్ మంచితనాన్ని బలహీనతగా భావించకండి. ఆయన వెనుక మడకశిర ప్రజల విశ్వాసం, తెలుగుదేశం కార్యకర్తల బలం ఉంది. ఇకనైనా మీ భాషను మార్చుకోండి, రాజకీయ హుందాతనాన్ని పాటించండి. లేకపోతే మడకశిర ప్రజలే మీకు తగిన సమాధానం చెబుతారు. అని మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ హెచ్చరించారు.

## అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి



**టి సుండుపల్లె జులై 8 సీమ వార్త సాయంత్రం** సుండుపల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న గండి వెంకటేశ్వర్లు (46) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. 2011 బ్యాచ్కు చెందిన ఆయన 15 ఏళ్లుగా కడప, అన్నమయ్య జిల్లాల్లో వివిధ పోలీస్ స్టేషన్లలో సేవ లందించారు. వెంకటేశ్వర్లుకు భార్య ప్రమీల, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అం డగా ఉంటుందని హామీ ఇచ్చారు. దహన సంస్కా రాల తక్షణ ఖర్చుల నిమిత్తం ఎస్పీ తరపున లక్ష రూపాయల నగదును మృతుడి భార్య ప్రమీలకు అందజేశారు. రాయచోటి మండలం మాసాపేట రెడ్డివారిపల్లె గ్రామంలో మంగళవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

## ఎస్ఐ ఆర్ ప్రోగ్రాంపై సమీక్షా సమావేశం



**సోమందేపల్లి జూలై 8 సీమ వార్త సాయంకాలం** మండలం పంచాయతీ కార్యలయంలో బీఎల్ ఓ, బిఎల్ఏ లతో ఎస్ఐ ఆర్ ప్రోగ్రాం మీద సమీక్ష నిర్వహించారు. సమయం తక్కువ ఉన్నందున తప్పకుండ ప్రతి ఒక్కరూ తమ ఓటరు కార్డుని తమ బూత్ నందు బీఎల్ఓ లతో వెరిఫికేషన్ చేయించుకోవాలని రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, తహసిల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకటలక్ష్మి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవి ఆంజనేయులు, మండల కన్వీనర్ వెంకటేష్, టౌన్ అధ్యక్షులు సురేష్, మాజీ కన్వినర్ సిద్దలింగప్ప పేర్కొన్నారు.

## రాజన్న కాంగ్రెస్ వాదులు నిన్ను మరువలేరన్న.

**వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన ... నియోజకవర్గ ఇన్చార్జి నరసింహులు.**



**గోరంట్ల జులై 8 సీమ వార్త సాయంత్రం.** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా నువ్వు ప్రజలకు చేసిన సేవలను మరియు నీ నాయకత్వాన్ని కాంగ్రెస్ వాదులు ఎప్పటికీ మర్చిపోలేరని మీ జయంతి సందర్భంగా ఇవే మా నివాళులు అంటూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణ చివరలోని కుమ్మయ్యగారిపల్లి నాలుగు రోడ్ల కూడలిలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పాలసముద్రం నరసింహులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, పూల బాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్ సర్వేలో భాగంగా సచివాలయం తనిఖీ చేసిన డిఆర్ఓ



**టి సుండుపల్లి, జులై 8 సీమ వార్త సాయంత్రం** (సర్)సర్వేలో భాగంగా కడప రెవిన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జునుడు సుండుపల్లి గ్రామ సచివాలయాన్ని 7 వ తేదీ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఓటర్ జాబితా సవరణ సర్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని తెలిపారు ఈనెల 14వ తేదీ నాటికి ఎన్యుమరేషన్ పారాలు ఓటర్ల వద్దకు చేర్చి ఓటర్లు ఇచ్చిన సమాచారం ప్రకారం అప్లికేషన్ పూర్తి చేసి బిఎల్ఓ లాగిన్లో నమోదు చేయాలన్నారు అనర్హులు ఉంటే గుర్తించి తొలగించాలన్నారు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ప్రక్రియ ఇంటింటి సర్వే పారాల పంపిణీ వివరాల నమోదు చేసే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు అర్హులందరికీ ఓటర్ పారలు అందేలా చర్యలు తీసుకోవాలని పూర్తి వివరాలుతో ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బందిని వినియోగించుకుని ప్రక్రియను పూర్తిచేసేలా చూడాలని తాసిల్దార్ కు ఆదేశించారు ఓటర్ల అవగాహన కలిగేలా గ్రామాల్లో వేగవంతంగా ప్రచారం చేయాలని చెప్పగా ఆటో ద్వారా ప్రచారం చేస్తున్నట్టు తాసిల్దార్ వేణుగోపాల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు



**టి. సుండుపల్లి జూలై 8 సీమ వార్త సాయంత్రం** దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా సుండుపల్లి మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గాలివీటి మదన్ రెడ్డి, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి పాల్గొని వైఎస్సార్ ప్రజా సంక్షేమ పాలనను కొనియాడారు. అనంతరం వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## తనకల్లు లో.....మహా సంగ్రామం పోస్టల్ విడుదల




**తనకల్లు, జూన్ 8 సీమ వార్త సాయంత్రం.** ఆమడగూరు మండల పరిలోని పులుకుంటపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మహా సంగ్రామం పోస్టల్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలి. 2004 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికి ఓ పి ఎస్ ను అమలు చేయాలని సిపిఎస్ ను రద్దు చేయాలని పలువురు ఉపాధ్యాయులు బుధవారం అమడకూరు మండలం పూలుకుంటపల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో ఏర్పాటుచేసిన మహాసంగ్రామం పోస్టర్ విడుదల సందర్భంగా తెలియజేశారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మెరుగైన పెన్షన్ ఇస్తామని తెలిపారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ ఇంతవరకు సిపిఎస్ ఉద్యోగుల పట్ల ఏ విధమైనటువంటి ప్రకటన చేయకుండా ఉన్నారన్నారు. పదవీ విరమణ దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులపై చొరవ చూపి పెన్షన్ రద్దు చేసి సిపిఎస్ ఓపిఎస్ ను ఏదో ఒక విధమైనటువంటి పెన్షన్ను లేదా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ విధానాన్ని అయినా రాష్ట్రంలో అమలు చేయాలని పలువురు ఉపాధ్యాయులు ప్రభుత్వానికి తన మొరను తెలియజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల మొర ఆలకించి మెరుగైన పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీఎన్ మూర్తి భౌతికకాయానికి నివాళులర్పించిన గుండుమల తిప్పేస్వామి



**మడకశిర జూలై 8 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని బచ్చులపాళ్యం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీఎన్ మూర్తి అనారోగ్యంతో బుధవారం మరణించగా, వారి భౌతికకాయానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బీఎన్ మూర్తి ప్రజాసేవలో చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి మరణం కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు, పార్టీ శ్రేణులకు తీరని లోటని పేర్కొన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ మంజు, గోపి, జయరాం, తిమ్మరాజు, జనార్ధన్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ముద్ర లోన్స్ నుండి జీఎస్టీని మినహాయింపు ఇవ్వాలి

**-- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం**



**సోమందేపల్లి జూలై 8 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ మేనేజర్ శిరీషకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి నాయకులు కెనరా బ్యాంకులో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న వీవర్స్ ముద్ర లోన్ విషయంలో జీఎస్టీని తొలగించాలని మేనేజర్ శిరీషకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి కౌన్సిల్ సభ్యులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ జీఎస్టీ విషయంలో ముద్రా లోన్స్ తీసుకునే చేనేత కార్మికులకు అదనంగా రూ “50,000/- తీసుకునేవారికి రూ”3 వేలు నుండి 4 వేల రూపాయలు చేనేత కార్మికుల ఖాతా నుండి కొటేషన్ చేసే వారికి వెళుతున్నదని కావున జీఎస్టీ కొటేషన్ లేకుండా లబ్ధిదారుల ఖాతాలోకి వీవర్స్ ముద్రాలను మొత్తం జమ చేయాలని ఈ విషయంలో ముద్రా లోన్ తీసుకునే చేనేత కార్మికులకు బ్యాంక్ మేనేజర్ న్యాయం చేయాలని అదేవిధంగా 2023 సంవత్సరంలో ముద్రా లోన్ తీసుకున్న వారికి ఇంతవరకు మార్జిన్(రూ”10,000/-) మనీ జమ కావడం లేదు కావున వారికి కూడా మార్జిన్ మనీ జమ అయ్యేటట్లు చూడాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ కిష్టప్ప, బాలం కృష్ణయ్య, దేవాంగం వెంకటేశులు, బెస్త వెంకటేశులు, మరియు మంచాల హరి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ యూనిట్ స్థాయి సమావేశం



**మడకశిర జూలై 8 సీమ వార్త సాయంకాలం** నియోజక వర్గ పరిధిలోని రొళ్ల మండలం మల్లి నమడుగు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ యూనిట్ స్థాయి సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురు మూర్తి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రంగప్ప మాజీ అధ్యక్షుడు బి.నారాయణప్ప యూనిట్ ఇంచార్జ్ జగన్నాథ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు బూత్ ఇంచార్జ్ఈ ఎం నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ స్థాయి అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యుల హాజరును నమోదు చేసి, పార్టీ సూచించిన ఫీడ్‌బ్యాక్ ప్రశ్నలకు సమాధానాలు అందించారు. అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటిని మై టిడిపి యాప్ ద్వారా రియాలేషన్ రూపంలో నమోదు చేయాలని నిర్ణయించారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడం, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది.

## ఘనంగా రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**సోమందేపల్లి జూలై 8 సీమ వార్త సాయంకాలం** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా వైసిపి శ్రేణులు వైసిపి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, పట్టణా అధ్యక్షుడు గోవిందమ్మ గారి శ్రీనివాసులు, గట్టా మంజునాథ్, మండ్లి క్రిష్టప్ప, వెంకటనారాయణ రెడ్డి,తుంగోడు నారాయణ రెడ్డి, గోవిందరెడ్డి, నరసింహమూర్తి, ఆంజనేయులు నాయక్, ఇమాంవలి, కంబాలపై,కుమార్, వడ్డే అంజి,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881